కేటీఆర్‌ను బద్‌నాం చేసేందుకే కేసులు

బీఆర్ఎస్ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్

సిరిసిల్ల టౌన్, జనవరి 8 : కక్ష పూరిత రాజకీయాల్లో భాగంగా కేటీఆర్‌ను ప్రజల్లో బద్‌నాం చేయాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ విమర్శించారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నదన్నారు. పార్ముులా ఈ రేసును తెచ్చి హైదరాబాద్ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా తెలియజేసిన కేటీఆర్‌పై అక్కసుతోనే తప్పుడు కేసులు పెడుతున్నదని ఆరోపించారు. పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలిపిందని కొనియాడారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా అభివృద్ధిపై ద్యాస లేకుండా డైవర్షన్ పాలిట్రిక్స్ చేస్తున్నదన్నారు. రైతు భరోసా ఇవ్వలేదని, పింఛన్లకు పంచనామం పెట్టిందన్నారు. అక్రమ కేసులు పెట్టినా బీఆర్ఎస్ భయపడ బోధన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్

ఆంధ్రాపాలకుల మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించింది బీఆర్ఎస్ అని గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. మీ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతామన్నారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, ముగ్దం అనిల్‌గౌడ్, కోడం వెంకటేశ్, సాయి, రోహిత్, సంపత్ పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష

- దరఖాస్తుకు చివరి తేదీ ఫిబ్రవరి ఒకటి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, జనవరి 8 : 2025-26 విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆయా గురుకులాలు స్వీకరిస్తున్నాయి. అలాగే ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీల భర్తీకి, టీజీఎస్ డబ్ల్యూఆర్ ఈఐఎస్ గొలి దొడ్డి, అలుగునూర్ సీవోఈలలో 9వ తరగతిలో ప్రవేశాలు, టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్‌వోఈలో 8వ తరగతిలో ప్రవేశాలు, టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రకటన జారీ చేశారు. దరఖాస్తును https://tgcet. cgg. gov.in ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలని సూచించారు. ఆయా ఖాళీల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 1 చివరి తేదీ అని ప్రకటించారు. పరీక్ష ఫిబ్రవరి 23న నిర్వహించనున్నారు. కులం, ఆదాయం, ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ, ఫోటో సమర్పించాలన్నారు.

అభ్యర్థుల సహాయార్థం కలెక్టరేట్‌లో సహాయ కేంద్రం..

అభ్యర్థుల సహాయార్థం సర్టిఫికెట్లు సత్వరం జారీ చేసేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యాలయ పని వేళల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారు. విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు.

అనారోగ్య బాధితులకు ఆర్థికంగా అండ

కలెక్టరేట్, జనవరి 8 : జిల్లాలోని పలు గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆర్థిక సాయం అందించి భరోసా నిచ్చారు. జిల్లాలోని తంగళ్లపల్లి మండలకేంద్రానికి చెందిన కంసాని మహేశ్ కుమార్తె సమంత కొద్ది రోజులుగా బోన్ క్యాన్సర్‌తో బాధపడుతోంది. అలాగే ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లికి చెందిన గోపగాని వీరస్వామిగౌడ్ భార్య లివర్ సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. తమ వైద్యానికి ఆర్థిక

కంసాని ఉషకు రూ.లక్ష చెక్కును అందజేస్తున్న కలెక్టర్, అదనపుకలెక్టర్లు

సాయం అందించాలని ఆయా కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్‌కు బుధవారం విన్నవించారు. వెంటనే స్పందించి తక్షణ ఆర్థిక సాయం కింద మహేశ్ కుమార్తె సమంతకు రూ. లక్ష, గోపగాని వీరస్వామి గౌడ్‌కు రూ. 50 వేల చెక్కును ఆర్థిక సాయం అందజేశారు. తమకు సహాయ మందించిన ప్రభుత్వ విప్, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

జాతరను ఘనంగా నిర్వహించాలి

రుద్రంగి : మానాలలోని క్రీడాకారులతో ప్రభుత్వ విప్

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, జనవరి 8: మహా శివరాత్రి జాతరను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఆలయ ఓపెన్ స్లాబ్‌పై బుధవారం నిర్వహించిన మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశానికి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి హాజరయ్యారు. వచ్చే నెల ఫిబ్రవరి 25 నుంచి 27వరకు మూడు రోజుల పాటు జాతర వేడుకలను వైభవోపేతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లపై శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఏఎస్పీ శేషాద్రినీ రెడ్డి, ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణగౌడ్, ఏఎంసీ చైర్మన్ రాజు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

రుద్రంగి, జనవరి 8 : క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. మానాల గ్రామంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించగా, పదమూడు జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా పలు క్రీడా జట్లు పాల్గొని హోరాహోరీగా తలపడ్డాయి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడాకారులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మనాల మోహన్‌రెడ్డి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు అశోక్, అంజయ్య పాల్గొన్నారు.

ఆయకట్టు రైతులకు నిరందించడమే లక్ష్యం

- కాల్వ పూడికతీతలో రైతులు సహకరించాలి
- నీటిపారుదల శాఖ ఈఈ అమరేందర్ రెడ్డి

ముస్తాబాద్ జనవరి 8: ఎగువ మానేరు ఆయకట్టు రైతులకు నిరందించేందుకు కాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నామని నీటిపారుదల శాఖ ఈఈ అమరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలో ఎగుమ నేరు కాల్వ శుభ్రం చేస్తున్న పనులను ఆయన బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సబ్ డివిజన్ అధికారి రవికుమార్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన కాల్వను పరిశీలిస్తున్న అమరేందర్ రెడ్డి

అధిక ఫీజు వసూలుపై ఫిర్యాదు

వేములవాడ రూరల్, జనవరి 8 : వేములవాడ పట్టణంలోని పలు పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనీ, పేర్కొంటూ వేములవాడ ఎంఈవోకు ఫిర్యాదు చేస్తున్నట్లు బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్‌యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ పలు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనీ, పాఠశాలలకు సరైన వసతులు లేవని వాటిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక పరీక్షలు పేరిట విద్యార్థులను నుంచి అధనంగా ఫీజులు వసూలు చేస్తున్నారనీ, ఆయా పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.

ఆలయంలో చోరీ

ముస్తాబాద్, జనవరి 8: మండల కేంద్రంలోని మండేలేశ్వర ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు ప్రధాన ద్వారానికి ఉన్న తాళాలను పగులకొట్టి ఆమ్మవారి మెడలోని పుస్తే, ఉండిలోని డబ్బు వెత్తుకెళ్లినట్లు ఆయల కమిటీ నిర్వాహకులు తెలిపారు. దీనిపై రజక సంఘం నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇటీవల గ్రామ శివారులోని ఆలయాలను టార్గెట్ చేస్తూ గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి అందినకాడికి దండు కొవడమే లక్ష్యంగా దోచుకుంటున్నట్లు స్థానికులు వాపోతున్నారు.

యువ సాఫ్ట్‌వేర్ బలవన్మరణం

మనోహర్(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, జనవరి 8: మండల కేంద్రానికి చెందిన శ్రీగాద రమేశ్-రమాదేవి దంపతుల కుమారుడు మనోహర్(26) మానసిక ఇబ్బందులతో హైదరాబాద్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం జరిగింది. కొన్నేండ్లుగా రమేశ్ కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నారు. అతడి కుమారుడు కొంత కాలం చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న సమయంలో మా నసిక ఇబ్బం దులకు గురయ్యాడు. ఇటీవల మనోహర్ హైదరాబాద్‌లోని తల్లిదండ్రుల వద్దకు చేరుకున్నాడు. మంగళవారం రాత్రి తన గదిలో ఉరేసుకుని ఆత్మహత్యాయత్నం చేయగా, బాధితుడిని చికిత్స కోసం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విశమంగా మారడంతో మృత్యువాత పడగా బుధవారం మండల కేంద్రంలో అంత్యక్రియలు జరిపారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు పండగ స్వరూప దేవ D/o. దేవయ్య, సంకెపల్లి గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయంలో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క విస్తీర్ణం: 696 చ।।గ।। మరియు దీని యొక్క సర్వే నెం. 403/ఆ/2A, సంకెపల్లి గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఏలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ వ్యాజములు ఉన్నచో ఈప్రకటన వెలువడిన (7) దినములలోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 09-01-2025 స్థలము: సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వాసిరాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

దుండగులను కఠినంగా శిక్షించాలి

గంభీరావుపేట, జనవరి 8: మండల కేంద్రంలోని తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద బుధవారం ఎమ్మార్పీఎస్ నేతలు మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మండల కేంద్రంలో మంద కృష్ణ ఫోటోతో ఏర్పాటు చేసిన శుభాకాంక్షల ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని, దీంతో వారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఫ్లెక్సీ ధ్వంసం చేసిన దుండగులను పట్టుకుని వారిని కఠినంగా శిక్షించాలని వారు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశామన్నారు. మండల కన్వీనర్ బర్కుటం తిరుపతి, నేతలు మిద్దె సత్యనారాయణ, ఇరిగి సందీప్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి సహకరించాలి

మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు

ఇల్లంతకుంట, జనవరి 8 : వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని రేపాక, గాలిపెల్లి, కందికట్కూర్ గ్రామాల్లో నూతన వ్యవసాయ సహకార సంఘం నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సభ్యుడు సహకార సంఘం అభివృద్ధికి కృషి చేసినట్లైతే సంఘం ప్రతి రైతుకు అండగా, నిలుస్తుందన్నారు. సభ్యుల సహకారంతోనే సంఘాలు అభివృద్ధి బాటలో నడుసున్నాయన్నారు. సంఘం పరిధిలో అన్ని రకాల సేవలు చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. గాలిపెల్లి సహకార సంఘం పరిధిలో ఎరువుల విక్రయాలు, పెట్రోల్ బంక్ విజయంతంగా నడుస్తున్నాయని, భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రైతుల అభివృద్ధికి సహకార సంఘం అన్ని రకాల రుణాలు ఇవ్వడానికి ముందు ఉంటుందన్నారు. రైతులు తీసుకున్న

మాట్లాడుతున్న రవీందర్ రావు

రుణాలను సకాలం లో చెల్లించి, సంఘం అభివృద్ధిలో భాగస్వాములవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు రోండ్ల తిరుపతి రెడ్డి, అన్నాడి అనంతరెడ్డి, మాజీ చైర్మన్ మాధవ రెడ్డి, డైరెక్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

గుట్టల బ్లాస్టింగ్‌పై అధికారుల సీరియస్

- పోలీసుల అదుపులో నిందితులు
- బ్లాస్టింగ్ సామగ్రి స్వాధీనం

ఎల్లారెడ్డిపేట, జనవరి 8: వెంకటాపూర్‌లోని బుర్కమ్మ ఆలయం సమీపంలో కొందరు గుట్టలను బ్లాస్టింగ్ చేస్తుండగా, సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించారు. వివరాల్లోకి వెళ్తే.. తహసీల్దారు రామ్‌చందర్, ఆర్ఐ శ్రావణ్‌తో కలిసి బుధవారం వెంకటాపూర్‌లో అసైన్డ్ భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుండగా, బాంబ్ బ్లాస్ట్‌కు సంబంధించి పెద్ద శబ్దం వచ్చింది. వెంటనే వారు పోలీసులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. పెద్దూరుకు చెందిన కొందరు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్నబోనాలకు చెందిన ఓర్సు బంగారయ్య ఆధ్వర్యంలో బ్లాస్టింగ్ చేసినట్లు గుర్తించారు. బ్లాస్టింగ్‌కు వాడిన బైండింగ్ వైర్, డ్రిల్లింగ్ మిషన్, పవర్ బ్యాటరీ, పవర్ కేబుల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే బంగారయ్యను అదుపులోకి తీసుకున్నారు.

వెంకటాపూర్‌లో గుట్టను బ్లాస్టింగ్ చేసిన వారిని విచారిస్తున్న ఎస్ఐ రమాకాంత్, రెవెన్యూ అధికారులు

అరోగ్య కేంద్రం పరిశీలన

ఇల్లంతకుంట, జనవరి 8 : మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారిణి రజిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలన్నారు. ఎన్‌సీడీ స్క్రీనింగ్, ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్‌తో పాటు వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశామన్నారు.దవాఖానలో ల్యాబ్, ఫార్మాసిని పరిశీలించారు. మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలోని నూతన ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం నూతనంగా వచ్చిన జిల్లా వైద్యాధికారికి మండల వైద్య సిబ్బంది శాలు

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి రజిత

వా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి శరణ్య, డాక్టర్ జీవన జ్యోతి, జిల్లా డీడీఎం కార్తీక్, హెచ్‌ఈవో లింగం, రమణ ప్రసాద్, సీహెచ్‌వో శాంత, పీహెచ్ఎన్ తార భాయ్, హెల్త్ సూపర్‌వైజర్ జవహర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

జాగ్రత్తగా నిబంధనలకు లోబడి వాహనాలు నడపాలి

బోయినపల్లి, జనవరి 8 : వాహనాలు నడిపే డ్రైవర్లు, వాహనాల యజమానులు నిబంధనలకు లోబడి వాహనాలు నడపాలని మోటర్ వాహనాల తనిఖీ అధికారి వంశీ సూచించారు. బుధవారం మండల కేంద్రంలో రోడ్డు భద్రతా మసోత్సవాన్ని పురస్కరించుకొని డ్రైవర్లకు, వాహనాల యజమానులకు, ప్రజలకు డ్రైవింగ్‌పై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత వారోత్సవాల స్టిక్కర్లను వాహనాలకు ఆయన స్వయంగా అతికించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆటో, ట్రాక్టర్ల జీపుల, రవాణా వాహనాల యజమానులు, డ్రైవర్లు ప్రయాణంలో తీసుకోవాల్సిన మెలకువలు జాగ్రత్తలు పక్కగా పాటించాలన్నారు. పోర్‌వీల్లర్ వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్టు దరించాలన్నారు. సరకులు రవాణా చేసే వాహనాల్లో అధిక లోడు తీసుకెళ్లొదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటర్ వాహనాల తనిఖీ అధికారి వంశీ, స్థానిక ఎస్ఐ పృథ్వీదర్ గౌడ్, మోటర్ వాహనాల తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ, కానిస్టేబుల్ ప్రశాంత్ ఉన్నారు.

మాట్లాడుతున్న మోటర్ వాహనాల అధికారి వంశీ

విద్యార్థులకు డిక్షినరీలు అందజేస్తున్న మాజీ సర్పంచ్ భారత

విద్యార్థులకు డిక్షినరీలు అందజేత

కోనరావుపేట, జనవరి 8: మండలంలోని మామిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంద శాతం హాజరు ఉత్తీర్ణత సాంధించిన విద్యార్థులకు మాజీ సర్పంచ్ కొక్కుల భారత డిక్షనరీలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని విద్యను అభ్యసించాలని సూచించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాసాల మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కస్తూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

సిరిసిల్ల టౌన్, జనవరి 8 : సిరిసిల్ల పట్టణంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 33 కేవీ ఫీడర్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సెస్ ఏఈ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక అశోక్‌నగర్, సంజీవయ్యనగర్, ఆటోనగర్, ప్రగతినగర్, వెంకటేపేట, సర్దార్‌నగర్, శివనగర్, రాళ్లబావి, శాంతినగర్, ఆసిఫ్‌పుర, శ్రీనగర్‌కాలనీ, పెద్దబజార్, కలెక్టరేట్ ఏరియా, గాంధీనగర్, చంద్రంపేట, చిన్నబోనాల, పెద్దబోనాల, భూపతినగర్, పెద్దూర్, సర్దాపూర్, విద్యానగర్, బావణరుషినగర్ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సిరిసిల్ల ఆర్డీవోగా సైదులు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

కలెక్టరేట్, జనవరి 8: సిరిసిల్ల రెవెన్యూ డివిజనల్ అధికారిగా సైదులు నియామకమయ్యారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, పలువురు ఆర్డీవోలను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సిరిసిల్ల ఆర్డీవోగా విధులు నిర్వర్తిస్తున్న వెంకట ఉపేందర్‌రెడ్డి కీసరకు బదిలీ కాగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న సైదులు సిరిసిల్లకు బదిలీపై రానున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

బోయినపల్లి, జనవరి 8: నేడు 33/11కేవి విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా వట్టెంల ఫీడర్ మరమ్మతు చేస్తున్నందున మల్కాపూర్, కోరెం, స్తంభంపల్లి, సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెస్ ఏఈ ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

రియల్ విజన్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

క్యాలెండర్ ఆవిష్కరణ

సిరిసిల్ల టౌన్, జనవరి 8 : బీఆర్ఎస్ నాయకుడు కూర శ్రీధర్ బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రియల్ విజన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను కేటీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఇక్కడ దిడ్డి రాజు, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, సన్నిత్‌కుమార్ పాల్గొన్నారు.

పశువైద్య శిబిరానికి విశేష స్పందన

మల్కపేటలో గేదెకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు

కోనరావుపేట, జనవరి 8 : మండలంలోని మల్కపేటలో పశుగణాభివృద్ధి సంస్థ, కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ మేరకు మండల పశువైద్యాధికారి అంజిరెడ్డి, సాహితీరావు పశువులకు గర్భకోశ వ్యాధి, చూడి పరీక్షలు చేయడంతో పాటు దూడలకు నట్టల నివారణ మందులను అందజేశారు. రైతులు పశువుల పెంపకంతో పాటు ఆరోగ్యంపై కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. గోపాల మిత్ర సూపర్‌వైజర్ జవ్వాజీ రాములు, అగ్రహారం డైరీ మేనజర్ రవి, కరీంనగర్ డెయిరీ మల్కపేట ఇన్‌చార్జి జవ్వాజీ ఎల్లయ్య, సూపర్‌వైజర్లు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీకాంత్

గంభీరావుపేట, జనవరి 8 : ప్రస్తుతం జరుగుతున్న సైబర్, ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఎస్ఐ శ్రీకాంత్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసుకున్న అవగాహన కార్యక్రమానికి ఎస్ఐ హాజరై మాట్లాడారు. సైబర్ మోసాలపై తాము అవగాహన పెంచుకొని ఇంటి వద్ద తల్లిదండ్రులకు క్లుప్తంగా వివరించాలన్నారు. టోల్ ఫ్రీ నంబర్‌ను ప్రతి ఒక్కరూ గుర్తించుకొని ఆపద సమయంలో వినియోగించుకోవాలని ఎస్ఐ సూచించారు. విద్యార్థులు, అధ్యాపక బృందం ఉన్నారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుపై ఏఎస్పీ విచారణ

చందుర్తి,జనవరి 8: రామన్నపేట గ్రామంలో పురుగుల నర్సవ్వను కులం పేరుతో దూషించిన అదే గ్రామానికి చెందిన తిప్పని శ్రీనివాస్, న్యాత రాకేశ్, న్యాత రాజు, నీరటి దేవయ్యపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాగా వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. ఏఎస్పీ వెంట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఎల్లారెడ్డిపేట, జనవరి 8 : కొంతకాలంగా గుండారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వర్తించి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం సన్మానించారు. బదిలీపై వెళ్లిన పప్పుల శ్రీనివాస్, వెంకటలక్ష్మి, అంజయ్య, ప్రేమ్‌సాగర్, కవిత అందించిన సేవలను నెమరు వేసుకున్నారు. వారిని శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఎంఈవో కృష్ణహరి, శ్రీనివాస్ ఉన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఎల్లారెడ్డిపేట, జనవరి 8 : అల్మాస్‌పూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసేందుకు మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. బుధవారం 184 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు అందజేశారు. 8 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు చేయించేందుకు మం డల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించ